


# చెవి

**మూలవాక్యము:-** **మత్త 26:51** ఇదిగో యేసుతో కూడ ఉన్నవారిలో ఒకడు చెయ్యి చాచి, కత్తి దూసి ప్రధానయాజకుని దాసుని కొట్టి, వాని చెవి తెగ నరికెను.

దేవుడు మనిషిని నిర్మించినప్పుడు 5 జ్ఞానేంద్రియాలను దేహములో నిర్మించారు. కన్ను, చెవి, ముక్కు నాలుక మరియు చర్మము. ఈ పంచేంద్రియాలలో దేని ప్రాధాన్యత దానిదే, అయితే ఒక వ్యక్తి తనను నిర్మించిన దేవుని యందు విశ్వాసముంచి ప్రార్థించాలంటే ఆ వ్యక్తి దేవునిని గూర్చిన వాక్యము వినాలి. **(రోమా 10:14,17)** వాక్యము వినాలంటే ఆ వ్యక్తికి చెవులుండాలి. ఆ చెవులకు వినే లక్షణము ఉండాలి. అందుకే యేసయ్య ప్రజలందరికి వాక్యము బోధించి **" వినుటకు చెవులు గలవాడు వినును గాక"** అని చెప్పారు.

మనము ఈ అంశంలో పరిశుద్ధ గ్రంధంలో ప్రస్తావించబడిన కొన్ని రకాల చెవులను గురించి ధ్యానము చేసుకుందాం.

### ❖ చెవులు నిర్మించిన వారు ఎవరు?

**కీర్త 40:6** బలులనైనను నైవేద్యములనైనను నీవు కోరుట లేదు. నీవు నాకు చెవులు నిర్మించియున్నావు. దహన బలులనైనను పాపపరిహారార్థ బలులనైనను నీవు తెమ్మనలేదు.

**కీర్త 94:9** చెవులను కలుగజేసిన వాడు వినకుండునా? కంటిని నిర్మించినవాడు కానకుండునా?

### ❖ చెవులకు ఉండవలసిన లక్షణాలు:-

**1. వినుట:- మత్త 11:15**

వినుటకు చెవులు గలవాడు వినును గాక.

**2. ఆలకించుట:-** యెష 32:3

చూచు వారి కన్నులు మందముగా ఉండవు. వినువారి చెవులు ఆలకించును.

**3. గ్రహించుట:- యోబు 13:1**

ఇదిగో నా కన్ను ఇదంతయు చూచెను. నా చెవి దాని విని గ్రహించియున్నది.

**4. తెలివిని వెదకుట:- సామె 18:15**

జ్ఞానుల చెవి తెలివిని వెదకును వివేకము గల మనస్సు తెలివిని సంపాదించును.

**5. పరీక్షించుట:- యోబు 34:3**

అంగిలి ఆహారమును రుచి చూచునట్లు చెవి మాటలను పరీక్షించును.

## ❖ విశ్వాసులు ఎలాంటి చెవులు కలిగి ఉండాలి:-

**1. దేవుని మాటలు వినే బుద్ధి గల చెవులు కలిగియుండాలి:- యెష 50:5**

ప్రభువగు యెహోవా నా చెవికి విను బుద్ధి పుట్టింపగా నేను ఆయన మీద తిరుగుబాటు చేయలేదు. వినకుండ నేను తొలగిపోలేదు.

**2. భక్తుల ఆలోచనలు వినే చెవులు కలిగి యుండాలి:- యోబు 29:21**

మనుష్యులు నాకు చెవి యొగ్గి నా కొరకు కాచుకొనిరి. నా ఆలోచన వినవలెనని మౌనముగా ఉండిరి.

**3. జ్ఞానము గల ఉపదేశము విను చెవులు కలిగియుండాలి:-** సామె 25:12

బంగారు కర్ణభూషణమెట్టిదో అపరంజి ఆభరణ మెట్టిదో వినువాని చెవికి జ్ఞానము గల ఉపదేశకుడు అట్టివాడు.

**4. తెలివిని వెదకే చెవులు కలిగియుండాలి:- సామె 18:15**

జ్ఞానుల చెవి తెలివిని వెదకును వివేకము గల మనస్సు తెలివిని సంపాదించును.

**5. ధన్యత గల చెవులు కలిగియుండాలి:- మత్త 13:16**

అయితే మీ కన్నులు చూచుచున్నవి గనుక అవి ధన్యములైనవి, మీ చెవులు వినుచున్నవి. గనుక అవి ధన్యములైనవి.

## ❖ విశ్వాసులు ఎలాంటి చెవులు కలిగి ఉండకూడదు:-

**1. మందమైన చెవులు:- యెష 6:10**

వారు కన్నులతో చూచి, చెవులతో విని, హృదయముతో గ్రహించి, మనస్సు మార్చుకొని స్వస్థత పొందకపో వునట్లు ఈ జనుల హృదయము క్రొవ్వచేసి వారి చెవులు మందపరచి వారి కన్నులు మూయించుమని చెప్పెను.

**2. పనిచేయని చెవులు:- యెష 43:8**

కన్నులుండి అంధులైన వారిని చెవులుండి బధిరులైన వారిని తీసికొని రండి.

**3. వాక్యమునకు లోపరచనొల్లని చెవులు:- అపో.కా 7:51**

ముష్కరులారా, హృదయములను చెవులను దేవుని వాక్యమునకు లోపరచనొల్లని వారలారా, మీ పితరుల వలె మీరును ఎల్లప్పుడు పరిశుద్ధాత్మను ఎదిరించుచున్నారు.

**4. దురద చెవులు:- 2 తిమోతి 4:3**

ఎందుకనగా జనులు హితబోధను సహింపక, దురద చెవులు గలవారై తమ స్వకీయ దురాశలకు అనుకూల మైన బోధకులను తమ కొరకు పోగుచేసికొని,

**5. వినలేని చెవులు:- రోమా 11:8**

ఇందు విషయమై నేటివరకు దేవుడు వారికి నిద్రమత్తు గల మనస్సును, చూడలేని కన్నులను, వినలేని చెవులను ఇచ్చియున్నాడని వ్రాయబడియున్నది.

### ❖ దేవుడు చెవులు కలిగియున్నాడా:-

**కీర్త 71:2** నీ నీతిని బట్టి నన్ను తప్పింపుము. నన్ను విడిపింపుము. నీ చెవి యొగ్గి నన్ను రక్షించుము.

### ❖ దేవుని చెవులు ఎవరి ప్రార్థన వింటాయి:-

**1. నీతిమంతుల ప్రార్థన వింటాయి:- కీర్త 34:15**

యెహోవా దృష్టి నీతిమంతుల మీద నున్నది. ఆయన చెవులు వారి మొరలకు ఒగ్గియున్నవి.

**1పేతు 3:12** ప్రభువు కన్నులు నీతిమంతుల మీదను, ఆయన చెవులు వారి ప్రార్థనల వైపునను ఉన్నవి గాని ప్రభువు ముఖము కీడు చేయు వారికి విరోధముగా ఉన్నది.

**2. యజమానుడు మోసముతో బిగబట్టిన కూలి మొరపెడితే వింటాయి:- యాకో 5:4**

ఇదిగో మీ చేలు కోసిన పనివారికియ్యక మీరు మోసముగా బిగబట్టిన కూలి మొఱ్ఱపెట్టుచున్నది. మీ కోత వారి కేకలు సైన్యములకు అధిపతియగు ప్రభువు యొక్క చెవులలో చొచ్చియున్నవి.

### ❖ దేవుని చెవులు ఎవరి ప్రార్థన వినవు:-

**1. పాపము చేయువారి ప్రార్థన వినవు:- యెష 59:1,2**

రక్షింపనేరక యుండునట్లు యెహోవా హస్తము కురచకాలేదు. విననేరక యుండునట్లు ఆయన చెవులు మందము కాలేదు. మీ దోషములు మీకును మీ దేవునికిని అడ్డముగా వచ్చెను. మీ పాపములు ఆయన ముఖమును మీకు మరుగుపరచెను. గనుక ఆయన ఆలకింపకున్నాడు.

**2. పాపమును హృదయములో లక్ష్యము చేయు వారి ప్రార్థన వినవు:- కీర్త 66:18**

నా హృదయములో నేను పాపమును లక్ష్యము చేసిన యెడల ప్రభువు నా మనవి వినకపోవును.

### ❖ చెవికి కలిగే లోపాలు ఏమిటి?

**1. తెరువబడక పోవడము:- యెష 48:8**

అవి నీకు వినబడనే లేదు. నీకు తెలియబడనే లేదు పూర్వము నుండి నీ చెవి తెరువబడనే లేదు. నీవు అపనమ్మకస్థుడవై నీ తల్లి గర్భమున పుట్టినది మొదలుకొని తిరుగుబాటు చేయు వాడవని అనిపించుకొంటివని నాకు తెలియును.

**2. చెవుడు కలగడము:- మీకా 7:16**

అన్యజనులు అది చూచి తమకు కలిగిన బలమంత కొంచెమని సిగ్గుపడి నోరు మూసికొందురు. వారి చెవులు చెవుడెక్కిపోవును.

**3. మందముగా ఉండడము:- యెష 6:10**

వారు కన్నులతో చూచి, చెవులతో విని, హృదయముతో గ్రహించి, మనస్సు మార్చుకొని స్వస్థత పొందకపోవునట్లు ఈ జనుల హృదయము క్రొవ్వచేసి వారి చెవులు మందపరచి వారి కన్నులు మూయించుమని చెప్పెను.

**మత్త 13:14** మనస్సు త్రిప్పుకొని నా వలన స్వస్థత పొందుకుండునట్లు వారి హృదయము క్రొవ్వినది, వారి చెవులు వినుటకు మందములైనవి, వారు తమ కన్నులు మూసికొనియున్నారు.

**పై లోపము మన చెవులకు కలుగకుండా మనము జాగ్రత్త పడాలి.**

**హెచ్చరిక:-**

**యెహె 12:2** నరపుత్రుడా తిరుగుబాటు చేయు వారి మధ్య నీవు నివసించుచున్నావు. వారు ద్రోహులై యుండి, చూచు కన్నులు కలిగియు చూడకయున్నారు; విను చెవులు కలిగియు వినకయున్నారు.

## Good news:-

**యెష 35:5 గ్రుడ్డి వారి కన్నులు తెరవబడును. చెవిటి వారి చెవులు విప్పబడును.**

లోక వార్తలు విని విని తుప్పు పట్టిపోయిన మన చెవులను బాగు చేసుకొని వాక్యము వినే చెవులుగా మార్చుకొనే కాలము లెంట్. ఈ లెంటులో విస్తారమైన వాక్యము విని, విశ్వాసముతో ప్రార్థిస్తూ, అప్పుడు ప్రభువు నామమును బట్టి ప్రార్థన చేయువాడెవడో వాడు రక్షింపబడును అను వాక్యమును బట్టి మనమందరము రక్షింపబడి నిత్యజీవమును స్వతంత్రించుకొందుము గాక!

**అట్టి కృప పరిశుద్ధాత్మ దేవుడు అనుగ్రహించును గాక! ఆమేన్....**